మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

శనివారం SATURDAY 23.12.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10 + 8 Pages: 10 + 8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 198 ‖ వెల (Price) రూ.6.50 | వైకుంఠ ఏకాదశి

శనివారం, సూర్యోదయం: 6-42, సూర్యాస్తమయం: 5-48. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి ఉదయం 7-12 వరకు, తదుపరి ద్వాదశి మర్నాడు ఉదయం 6-24 వరకు. నక్షత్రం: భరణి రాత్రి 9-19 వరకు. వర్జ్యం: ఉదయం 7-06 నుంచి ఉదయం 8-40 వరకు. రాహుకాలం: ఉదయం 9-29 నుంచి ఉదయం 10-51 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-43 నుంచి ఉదయం 7-27 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-34 నుంచి సాయంత్రం 6-09 వరకు. ముక్కోటి ఏకాదశి.

తెలంగాణలో చలిపంజా

ఈశాన్య గాలులతో పెరుగుతున్న చలి తీవ్రత

సింగిల్ డిజిట్‌కు పడిపోయిన ఉష్ణోగ్రత

ఏకంగా 6.6 డిగ్రీల సెల్సియస్ నమోదు

› 3



• ఎట్ హోం

శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తేనీటి విందు ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి దంపతులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే దంపతులు, మంత్రి దామోదర రాజనర్సింహ, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు హాజరయ్యారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

28 నుంచి ప్రజాపాలన

గ్రామాల్లో వచ్చే నెల 6వరకు వినతుల స్వీకరణ

విధివిధానాల ఖరారుకు రేపు కలెక్టర్లతో సీఎం కాన్ఫరెన్స్

హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ): ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వానికి విన్నవించుకొనేందుకు ఈ నెల 28 నుంచి 'ప్రజాపాలన' పేరుతో గ్రామస్థాయిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. అధికారులు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ప్రజావాణి తరహాలో ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమం వచ్చేనెల 6 వరకు కొనసాగనున్నది. ఈ కార్యక్రమంపై విస్తృతంగా చర్చించి, విధివిధానాలు ఖరారు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ఉదయం 10 గంటలకు సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) ఉదయం 8.30 గంటలకు రావాలని రెవెన్యూ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రజావాణికి 2,202 దరఖాస్తులు

ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 2,202 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. ఇందులో సుమారు 40% డబుల్ బెడ్‌రూం, 30% పెన్షన్లకు సంబంధించినవి, మిగతావి ఉద్యోగాలు, రెవెన్యూ సమస్యలకు సంబంధించినవి ఉన్నాయని వివరించారు.

• కారు స్టీరింగ్ పట్టిన కేటీఆర్

శుక్రవారం సాయంత్రం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన ఎట్‌హోమ్ కార్యక్రమానికి మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావును కారులో ఎక్కించుకొని స్వయంగా డ్రైవ్ చేస్తూ వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు

2 నెలల పసిపాపకు కరోనా

14 నెలల చిన్నారికి కూడా పాజిటివ్

- రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరోజే 11 కేసులు
- నిలోఫర్‌లో ప్రత్యేక ఐసొలేషన్‌లో చికిత్స
- దవాఖానలో 24 పడకలతో వార్డు ఏర్పాటు
- ఆందోళన పడొద్దు..: డాక్టర్ ఉషారాణి వెల్లడి
- హాస్పిటల్స్‌లో మాస్కు తప్పనిసరి: డీఎంఈ

ఫిర్యాదుకు వాట్సాప్ నం.9030227324



హైదరాబాద్/హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ): కరోనా మళ్లీ కలవరపెడుతున్నది. కొత్తగా పుట్టుకొచ్చిన జేఎన్.1 వేరియంట్ చాప కింద నీరులా వ్యాపిస్తున్నది. ఇప్పటివరకు పెద్దలనే ఇబ్బంది పెట్టిన కరోనా.. ఇప్పుడు పిల్లల పైనా తన ప్రభావాన్ని చూపుతున్నది. తాజాగా, శుక్రవారం నిలోఫర్ దవాఖానలో ఇద్దరు చిన్నారులకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. అందులో ఒక పాప వయసు 2 నెలలే కావటం గమనార్హం. గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆ చిన్నారికి హై ఫ్లో ఆక్సిజన్ చికిత్స అందిస్తున్నట్టు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి తెలిపారు. మరో కేసులో నాంపల్లిలోని ఆగాపురకు చెందిన 14 నెలల చిన్నారి తీవ్రమైన జ్వరం, శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతూ మూడు రోజుల క్రితం దవాఖానలో చేరిందని, వెంటిలేటర్‌పై చికిత్స అందించి పరీక్షలు నిర్వహించగా కరోనా నిర్ధారణ అయ్యిందని వివరించారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగానే ఉన్నదని తెలిపారు. వీరికి ప్రత్యేక ఐసొలేషన్ వార్డులో చికిత్స అందిస్తున్నామని వెల్లడించారు. చికిత్స విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావొద్దని, › 2వ పేజీలో

సంజయ్‌సింగ్ ఎన్నికకు నిరసనగా పద్మశ్రీని తిరిగి ఇచ్చేస్తున్న దిగ్గజ రెజ్లర్ బజరంగ్ పునియా

పునియా పద్మశ్రీ వాపస్

అవార్డు వెనక్కి ఇచ్చేసిన దిగ్గజ రెజ్లర్

మహిళా రెజ్లర్లకు అన్యాయం జరిగిందంటూ ప్రధాని మోదీకి లేఖ

రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడి ఎన్నికపై రెజ్లర్ల సంచలన నిర్ణయాలు

కెరీర్లను పణంగా పెడుతున్న క్రీడాకారులు

భారత కుస్తీ రంగంలో మళ్లీ కల్లోలం! తాము ఎవరి పైనైతే పోరాటం చేశామో..తిరిగి వాళ్లే పగ్గాలు అందుకున్న వేళ కుస్తీవీరులు పోరు బాట పట్టారు. జాతీయ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ ఎన్నికను వ్యతిరేకిస్తూ ఇప్పటికే సాక్షి మాలిక్ తన కెరీర్‌కు వీడ్కోలు పలుకగా, తాజాగా దిగ్గజ రెజ్లర్ బజరంగ్ పునియా..పద్మశ్రీ అవార్డును వాపస్ ఇస్తున్నట్టు ప్రకటించి సంచలనం రేపాడు. దేశంలో మహిళా రెజ్లర్లకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ప్రధాని నరేంద్ర మోదీకి సుదీర్ఘ లేఖ రాశాడు.

› 10

తెలంగాణ ప్రగతి ప్రస్థానంపై స్వేదపత్రం

గణాంకాలతో సహా వాస్తవ రాష్ట్ర ముఖచిత్రం.. నేడు విడుదల చేయనున్న బీఆర్ఎస్

తెలంగాణ ప్రతిష్ఠను దెబ్బతీస్తే సహించబోం

అగ్రగామి రాష్ట్రాన్ని అవమానిస్తే ఊరుకోం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ): తెలంగాణను విఫల రాష్ట్రంగా చూపెట్టి, రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీస్తే సహించేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తొమ్మిదిన్నరేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని వివరించేందుకు శనివారం 'స్వేద పత్రం' విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ట్వీట్ చేశారు. 'తొమ్మిదిన్నరేండ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానం దేశ చరిత్రలోనే ఓ సువర్ణ అధ్యాయం. పగలూ రాత్రి › 2వ పేజీలో

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెటేనా!

పూర్తిస్థాయి బడ్జెట్ ఇప్పట్లో ఉండదా?

ఇంకా పాలనపై పట్టు పెంచుకోని సర్కారు

ఫిబ్రవరిలోనే లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్?

కేంద్రంలోనూ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్!

అదే జరిగితే రాష్ట్రంలోనూ ఓట్ ఆన్ అకౌంటే

రాజకీయ వర్గాల్లో బడ్జెట్‌పై చర్చ

హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర బడ్జెట్‌పై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం 2024-25 ఏడాదికి పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడుతుందా? లేదా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను పెడుతుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా ఏటా పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు బడ్జెట్ సమావేశాలతో పాటు, వర్షాకాల, శీతాకాల › 2వ పేజీలో

పెండింగ్ చలాన్లపై బంపర్ ఆఫర్

టూవీలర్లపై 80% | భారీ రాయితీ ప్రకటించిన తెలంగాణ పోలీసుశాఖ › 3

ఫోర్ వీలర్లపై 60% | రూ.2 కోట్ల పెండింగ్ చలాన్లను క్లియర్ చేసేందుకు యత్నం

పేపర్లు 6.. పరీక్షలు 7!

- పదోతరగతి పరీక్షల్లో కీలక మార్పులకు చాన్స్
- వేర్వేరుగా జీవశాస్త్రం, భౌతికశాస్త్రం ఎగ్జామ్స్!
- ఏడు రోజులు పరీక్షలు నిర్వహించే అవకాశం
- ప్రభుత్వానికి ఎస్సీఈఆర్టీ ప్రతిపాదనలు › 6

అద్దె బస్సులు కావలెను

టీఎస్ఆర్టీసీ ప్రకటన విడుదల.. మహిళలకు ఫ్రీ జర్నీ ప్రభావం

పలురూట్లలో తీవ్రంగా బస్సుల కొరత

అష్టకష్టాలు పడుతున్న ప్రయాణికులు › 3

కశ్మీరీ టెర్రర్‌తో ఖలిస్థానీ దోస్తీ

కశ్మీర్ ఉగ్రవాదులతో చేతులు కలిపిన పన్నూ

'కశ్మీర్-ఖలిస్థాన్ రెఫరెండం ఫ్రంట్' ఏర్పాటు

భారత సైన్యంపై దాడులు చేస్తామని హెచ్చరిక › 5

సిద్ధరామయ్య విలాసాలు!

కరువు సహాయ నిధుల కోసం అల్లా లగ్జరీ జెట్‌లో కర్ణాటక ముఖ్యమంత్రి

కాంగ్రెస్ పార్టీపై కన్నడ ప్రజల ఆగ్రహం › 5